

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 213 సోమవారం 03 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## జెన్-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు

- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది: పీయూశ్
- మోదీ దార్శనికతతో దేశాన్ని మాదక ద్రవ్య రహితంగా చేయడమే లక్ష్యం
- భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్‌కు పునాది వేస్తుంది : పీయూశ్ గోయెల్ వెల్లడి



## బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే



- ఆ విషయంలో బాధ్యతెందుకు వహించరు?
- శిలా పూజ నుంచి విరాళాల చోరీ మొదలైందని ఆరోపించిన కాంగ్రెస్
- బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని వ్యాఖ్యలు



## రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం

- అదనపు పన్నుల వాటా కేటాయింపు.. కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల
- నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- ఈ సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని వెల్లడి

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్య మంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం - మిగతా3లో

# మారుతున్న రాజకీయం

- పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు...
- మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా!
- ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది
- వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు
- కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది




హైదరాబాద్/అమరావతి

ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే - మిగతా3లో



## జంతర్ మంతర్ వేదికగా విధ్వంసానికి పాక్ ప్లాన్

- జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమిమ్ మండల్ అనే ఉగ్రవాద అనుమానితుడిని తూర్పు బర్ధమాన్ జిల్లాలో అరెస్ట్
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల్లో పోలీసుల వేషధారణలో చొరబడి అల్లర్లు సృష్టించాలనేది ఈ ఉగ్రవాద కుట్ర ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర ముఖ్యమంత్రి కదలికలపై నిఘా ఉంచాలని, రక్షణ లేని ప్రాంతాల వివరాలు సేకరించాలని పాకిస్థాన్ హ్యాండ్లర్లు హమిమ్‌ను ఆదేశించినట్లు వెల్లడి



## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు ఆరోగ్యవంతమైన యువత అవసరం



## భోగాపురానికి వేగవంతమైన అనుసంధానం

- ఉత్తరాంధ్ర అభివృద్ధికి కోస్టల్ కారిడార్ కీలకం
- 88 మలుపులు, 31 వంతెనలతో కోస్టల్ కారిడార్‌కు ప్రణాళిక
- భూసేకరణ ఖర్చు రూ.1,331 కోట్లు
- ఎన్‌హెచ్-16కు అనుసంధానం అయ్యేలా కోస్టల్ కారిడార్

అమరావతి

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ఊపునిచ్చే ప్రతిష్ఠాత్మక కోస్టల్ కారిడార్ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. విశాఖపట్నంలోని జోడుగుళ్లపాలెం నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ఆరు వరుసలతో నిర్మించనున్న ఈ రహదారి, తీరప్రాంత రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు దారి తీయనుంది. సముద్ర తీరాన్ని ఆనుకుని నిర్మించనున్న ఈ కారిడార్ వల్ల విశాఖ నగరం నుంచి భోగాపురం విమానాశ్రయానికి అత్యంత తక్కువ సమయంలో చేరుకునే అవకాశం కలగనుంది. ప్రస్తుతం జాతీయ రహదారి-16పై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి కూడా గణనీయంగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఎలైన్‌మెంట్‌ను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఇప్పటికే ఖరారు చేయగా, విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) - మిగతా3లో

## ఏపీ అభివృద్ధిలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం

- మంత్రి లోకేశ్ చొరవతో 4 ఎంఓయూలు
- ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య నాలుగు కీలక రంగాల్లో వ్యూహాత్మక ఒప్పందాలు
- గతంలో మంత్రి లోకేశ్ పర్యటనకు కొనసాగింపుగా కుదిరిన ఎంఓయూలు
- ఏపీలో సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- ఆటిజం విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధికి చర్యలు



అమరావతి

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇరుప్రాంతాల మధ్య అభివృద్ధి, నైపుణ్యం, ఆవిష్కరణలే లక్ష్యంగా నాలుగు కీలక రంగాల్లో వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్‌ల సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. గతేడాది తాను ఆస్ట్రేలియాలో జరిపిన పర్యటన సందర్భంగా జరిగిన చర్చలకు ఇది కార్యాచరణ రూపమని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి నారా లోకేశ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఒప్పందాలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కుదిరాయి. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, - మిగతా3లో




## ఈనెల 5న సీజేపీ కోర్ కమిటీ సమావేశం

- భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- అభిజీత్ దీప్కే నివాసంలో సీజేపీ కోర్ కమిటీ భేటీ
- భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్న సీజేపీ కోర్ కమిటీ
- ఈ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి?
- విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ విషయమై కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం

# ఏపీ అభివృద్ధిలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం

-మొదటిపేజీ తరువాయి

అత్యాధునిక తయారీ, సమ్మిళిత విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో ఈ భాగస్వామ్యం కీలకం కానుంది. ప్రతిభ, ఆవిష్కరణ, ఉమ్మడి శ్రేయస్సు పునాదులపై ఆంధ్రప్రదేశ్–ఆస్ట్రేలియా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయని లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సీఎం చంద్రబాబుతోనూ సమావేశమైంది.



### సౌరశక్తి హబ్‌గా ఆంధ్రప్రదేశ్

పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల హబ్‌గా మార్చే దిశగా తొలి అడుగు పడింది. ఐఐటీ తిరుపతి, ఏపీ ప్రభుత్వానికి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), సిడ్నీకి చెందిన యూఎన్ఎస్ డబ్ల్యూ యూనివర్సిటీ సంయుక్తంగా ఏపీలో "సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా అత్యాధునిక సోలార్ పీవీ తయారీ, రీసైక్లింగ్, పరిశ్రమ ఆధారిత పరిశోధన, ఫ్యాకల్టీ అభివృద్ధి, ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణపై దృష్టి సారిస్తారు.

### విద్య, మానసిక ఆరోగ్యానికి పెద్దపీట

"ప్రతి చిన్నారి నేర్చుకోవడానికి, ఎదగడానికి, రాణించడానికి అర్హులు" అనే ఉద్దేశంతో ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ అభ్యసన అవసరాలున్న విద్యార్థులకు సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు మరో ఒప్పందం కుదిరింది. యూఎన్ఎస్ డబ్ల్యూ సిడ్నీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాయి. ప్రత్యేక ఉపాధ్యాయులకు, సాధారణ టీచర్లకు ఆధునిక శిక్షణ అందించి, ఏపీ విద్యార్థుల అవసరాలకు తగిన వనరులను అభివృద్ధి చేస్తారు.

అలాగే, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ, రౌండ్ డింపుల్ సంస్థ భాగస్వామ్యంతో ఎంపిక చేసిన ఉన్నత విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. దీని ద్వారా విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా గోప్యంగా వెల్‌నెస్ అసెస్‌మెంట్‌లు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు.

### ప్రపంచస్థాయి ఉద్యోగాలకు యువత తయారీ

రాష్ట్ర యువతకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఏపీఎస్ఎస్‌డీసీ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా వృత్తి విద్య, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, వృత్తిపరమైన ధ్రువపత్రాలు, అంతర్జాతీయ ఉపాధి మార్గాలను బలోపేతం చేస్తారు. ఈ చర్యల ద్వారా నేటి ఉద్యోగాలకే కాకుండా,

# కర్నూలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఏర్పాటు

**కర్నూలు :** రాయలసీమ ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి ఆకాంక్ష అయిన కర్నూలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన తీవ్ర ఆసక్తికరమైన చర్చకు తెరలేపింది. 90 రోజుల్లో కర్నూలులో హైకోర్టు బెంచ్ అందుబాటులోకి వస్తుందని ఆయన ప్రకటించారు. అయితే, ఒక రాష్ట్రంలో లేదా ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం అనేది కేవలం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలోని అంశం మాత్రమే కాదు. దీనికి సుదీర్ఘమైన రాజ్యాంగపరమైన, న్యాయపరమైన, పరిపాలనాపరమైన ప్రక్రియలు అవసరమవుతాయి. అందుకే 90 రోజుల గడువు సాధ్యమేనా? అసలు బెంచ్ ఏర్పాటు వెనుక ఉండే చట్టపరమైన క్రమం ఏమిటి? సాధారణంగా ఏదైనా రాష్ట్రంలో హైకోర్టుకు చెందిన ఒక ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయాలంటే ది స్టేట్ హైకోర్ట్స్ యాక్ట్ లేదా సంబంధిత పునర్వ్యవస్థీకరణ చట్టాల నిబంధనలను అనుసరించాల్సి ఉంటుంది. కర్నూలులో బెంచ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొదట రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించాలి. అనంతరం, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలోని ఫుల్ కోర్ట్ ముందుకు ఈ ప్రతిపాదన వెళుతుంది. హైకోర్టు ఫుల్ కోర్ట్ ఈ బెంచ్ ఏర్పాటుకు సాంకేతిక, మౌలిక వసతుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి పూర్తి స్థాయిలో ఆమోదం తెలపాల్సి ఉంటుంది. హైకోర్టు ఫుల్ కోర్ట్ అంగీకారం తెలిపిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కేంద్ర న్యాయ శాఖ కు నివేదిస్తుంది. కేంద్ర ప్రభుత్వం దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి , సుప్రీంకోర్టు కొలీజియం పరిశీలనకు పంపుతుంది. సుప్రీంకోర్టు సీజేఐ , కొలీజియం నుండి అనుమతి లభించిన తర్వాత మాత్రమే, కేంద్ర హోంశాఖ భారత రాష్ట్రపతి ఆమోదం కోసం ఫైలును పంపుతుంది. భారత రాజ్యాంగంలోని అధికరణ 214, సంబంధిత నిబంధనల ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చట్టబద్ధంగా రూపుదిద్దుకుంటుందిరాజ్యాంగపరమైన ఈ ప్రక్రియతో పాటు క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన అత్యంత ప్రధానమైనది. బెంచ్ నిర్వహణకు అవసరమైన తాత్కాలిక లేదా శాశ్వత భవనాలు, న్యాయమూర్తులకు నివాస సదుపాయాలు , కోర్టు హాళ్లు, రిజిస్ట్రీ సెక్షన్లు, అడ్వకేట్ రూమ్‌లు, పోలీస్ బందోబస్తు , డిజిటల్ నెట్‌వర్కింగ్ వంటి మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయాలి. వీటితో పాటు అమరావతిలోని ప్రధాన హైకోర్టు నుండి కర్నూలు బెంచ్‌కు ఏ ఏ జిల్లాల కేసుల అధికార పరిధి బదిలీ చేయాలనే దానిపై న్యాయ పరిపాలనా పరమైన స్పష్టత రావాల్సి ఉంటుందిఇంతటి సుదీర్ఘ ప్రక్రియ ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేష్ 90 రోజుల గడువు విధించడం వెనుక కూటమి ప్రభుత్వ వ్యూహాత్మక ఆలోచన ఉందని రాజకీయ, న్యాయ విశ్లేషకులు భావిస్తున్నారు. కర్నూలులో ఇప్పటికే లోకాయుక్త వంటి న్యాయ సంస్థలకు ఉద్దేశించిన భవనాలు సిద్ధంగా ఉన్నందున, ప్రాథమికంగా తాత్కాలిక భవనంలో బెంచ్ కార్యకలాపాలు ప్రారంభించే వెసులుబాటును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రంతో మంచి సఖ్యతతో ఉన్నందున, రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం త్వరితగతిన పూర్తి చేసి, సుప్రీంకోర్టు, హైకోర్టు సీజేల అనుమతుల ప్రక్రియను ఫాస్ట్ ట్రాక్ చేయాలనేది లోకేష్ వేసిన కచ్చితమైన ముందస్తు ప్రణాళికగా కనిపిస్తోంది. గతంలో బెంచ్ ఏర్పాటు ప్రక్రియలపై న్యాయవాదుల నిరసనలు, వినతులు జాప్యానికి కారణమైన ఆధారాలు ఉన్నాయి. అందువల్ల, 90 రోజుల్లో అన్ని రాజ్యాంగ ఆమోదాలు, రాష్ట్రపతి ఉత్తర్వులు పొందడం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో పరిపాలనాపరమైన క్లియరెన్సులను వేగవంతం చేస్తే, నిర్ణీత సమయంలో లేదా దానికి సమీప కాలంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ కల సాకారమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



# కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటుకు చకచకా అడుగులు

సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. త్రిరాష్ట్ర కూడలిలో ఉన్న కుప్పంలో 'కార్గో ఎయిర్‌పోర్ట్'ను సాకారం చేసే దిశగా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. శాంతిపురం, రామకుప్పం మండలాల సరిహద్దులో ఉన్న రామాపురం వద్ద దీన్ని ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. శనివారం నాడు విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అట్టహాసంగా ప్రారంభించిన నేపథ్యంలో కుప్పంలోనూ త్వరలోనే విమానాలు ఎగురుతాయనే ఆశాభావం సర్వత్రా వ్యక్తమవుతోంది. విమానాశ్రయం నిర్మాణంతో పాటు పారిశ్రామిక ప్రగతి దిశగా సర్కార్ అడుగులు వేస్తోంది. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి దోహదపడేలా ఈ కార్గో ఎయిర్‌పోర్ట్?ను నిర్మించనున్నారు. ఇందులో టెర్మినల్, రన్‌వే నిర్మాణానికి దాదాపు 500 ఎకరాలను కేటాయించారు. మరో 500 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. గత నెల మొదటి వారంలో కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు, విమానాశ్రయం అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాను మళ్లీ కుప్పం వచ్చే సరికి ఎయిర్?పోర్ట్?కు భూమిపూజ చేస్తామని ఆయన ప్రకటించారు. దీంతో యంత్రాంగం కార్యాచరణను మరింత వేగవంతం చేసింది.



### వెయ్యి ఎకరాల సమీకరణ

ఎయిర్‌పోర్ట్, పరిశ్రమల కోసం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో దాదాపు వెయ్యి ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తోంది. వాస్తవానికి 2014–2019 టీడీపీ హయాంలోనే విమానాశ్రయ స్థాపనకు అడుగులు పడ్డాయి. అప్పట్లోనే 500 ఎకరాలు సేకరించి రైతులకు పరిహారం కూడా చెల్లించారు. 2019 జనవరిలో సీఎం చంద్రబాబు రామాపురం వద్ద విమానాశ్రయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు కొత్తగా మరో 500 ఎకరాలను అదనంగా సేకరిస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చాలా మంది అన్నదాతలకు పరిహారం అందించారు.

విమానాశ్రయానికి మెరుగైన కనెక్టివిటీ కోసం పలమనేరు–క్రిష్ణగిరి జాతీయ రహదారి నుంచి రెండు అప్రోచ్ రోడ్లను నిర్మించనున్నారు. ఈ రోడ్ల కోసం 129 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. శాంతిపురం సమీపంలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్–42) నుంచి మొదటి అప్రోచ్ రోడ్డును నిర్మిస్తున్నారు. అమ్మవారిపేట వరకు 5.5 కిలోమీటర్ల మేర సాగే ఈ రోడ్డు కోసం 51.42 ఎకరాలను సేకరిస్తున్నారు. గుండిశెట్టిపల్లె నుంచి సొన్నేగానిపల్లె, కిలాకిపోడు మీదుగా రెండో అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకు 49.23 ఎకరాలను సమీకరిస్తున్నారు. ఈ రెండు అప్రోచ్ రోడ్ల మధ్య కనెక్టింగ్ రోడ్డు నిర్మాణానికి 25 ఎకరాలను సేకరించనున్నారు. సొన్నేగానిపల్లె, దండికుప్పం రెవెన్యూ పరిధిలో ఈ ప్రక్రియ సాగనుంది.

### పల్లెలకు కొత్త బీటీ రోడ్లు

శాంతిపురం, రామకుప్పం మండలాల నుంచి విమానాశ్రయం కోసం ప్రతిపాదించిన భూములకు రోడ్ల అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. శాంతిపురం–విజలాపురం, కుప్పం–విజలాపురం, రామకుప్పం–విజలాపురం మార్గాల్లో ఇప్పటికే డబుల్ రోడ్ల వసతి అందుబాటులో ఉంది. ఇప్పుడు ఎయిర్‌పోర్ట్, పరిశ్రమల కోసం ప్రతిపాదించిన భూములకు కనెక్టివిటీ పెంచుతున్నారు. దండికుప్పం, అమ్మవారిపేట, సొన్నేగానిపల్లె, కిలాకిపోడు, కడిసినకుప్పం, బొందలగట్టు, మణీంద్రం, ఇందిరానగర్,

## మారుతున్న రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా? తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి.

### ఇప్పుడు ఎందుకు మారింది?

అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

### కొత్త రాజకీయ ఆయుధాలు

ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సులు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మారుతున్నాయి.

### పెరుగుతున్న డిజిటల్ కమ్యూనికేషన్

అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.

### భవిష్యత్ రాజకీయాలు!

2029 ఎన్నికల్లో మరోసారి భారీ పాదయాత్రలే ప్రధాన అస్త్రంగా మారతాయా? లేక జాబ్ మేళాలు, సేవా కార్యక్రమాలు, డిజిటల్ కమ్యూనికేషన్, ప్రజలతో నిరంతర అనుబంధమే కొత్త రాజకీయ ఫార్ములాగా నిలుస్తుందా? దీనికి సమాధానం భవిష్యత్తులోనే తేలనుంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది... ప్రజలతో అనుసంధానమయ్యే పద్ధతులు మారుతున్నాయి... వాటికి అనుగుణంగా రాజకీయాలు కూడా కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.

## భోగాపురానికి వేగవంతమైన అనుసంధానం

-మొదటిపేజీ తరువాయి

మాస్టర్‌ప్లాన్‌లోనూ పొందుపరిచింది. పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధి, విమానాశ్రయ



అనుసంధానం వంటి అంశాల్లో ఈ రహదారి కీలక పాత్ర పోషించనుంది.

### జోడుగుళ్లపాలెం నుంచి భోగాపురం వరకు

కోస్టల్ కారిడార్ మొత్తం పొడవు 37.882 కిలోమీటర్లు. ఇందులో కొంత భాగాన్ని ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించే బ్రౌన్‌ఫీల్డ్ పద్ధతిలో, మిగిలిన భాగాన్ని పూర్తిగా కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ పద్ధతిలో నిర్మించనున్నారు. జోడుగుళ్లపాలెం వద్ద ప్రారంభమయ్యే ఈ మార్గం సాగర్‌నగర్, రుషికొండ, మంగమారిపేట మీదుగా సాగి ఐఎన్ఎస్ కళింగ సమీపంలోని ఎర్రమట్టిదిబ్బల వద్ద నుంచి నేరెళ్లవలస మీదుగా భోగాపురం విమానాశ్రయం సమీపంలో ఎన్‌హెచ్–16కు అనుసంధానం కానుంది.

మొత్తం మార్గంలో 18.717 కిలోమీటర్ల మేర ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించనున్నారు. ఇందులో 4.806 కిలోమీటర్లను 35 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా అభివృద్ధి చేయనుండగా, మరో 4.282 కిలోమీటర్లను 45 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నారు. అదనంగా 9.629 కిలోమీటర్ల మేర 35 మీటర్ల వెడల్పుతో ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. మిగిలిన 19.165 కిలోమీటర్లను గ్రీన్‌ఫీల్డ్ తరహాలో పూర్తిగా కొత్త మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. ఈ మార్గం ద్వారా విశాఖ బీచ్ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా వేగవంతమైన రవాణా సౌకర్యం ఏర్పడనుంది.

### ఎలివేటెడ్ కారిడార్లతో ట్రాఫిక్‌కు చెక్

ఈ ప్రాజెక్టులో ప్రత్యేక ఆకర్షణగా ఎలివేటెడ్ కారిడార్లు నిలవనున్నాయి. తెన్నేటి పార్క్ నుంచి భీమిలి వరకు రాడిసన్ బ్లూ హోటల్, ఐఎన్ఎస్ కళింగ, తొట్లకొండ ప్రాంతాల్లో మూడు ప్రధాన ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. ప్రస్తుతం ఉన్న రహదారులపై వీటిని నిర్మించడం ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వేగవంతమైన ప్రయాణం కల్పించాలన్నది లక్ష్యం.

అలాగే తెన్నేటి పార్క్ నుంచి ఐఎన్ఎస్ కళింగ వరకు 35 మీటర్ల వెడల్పుతో రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఈ క్రమంలో ప్రజల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులకు వీలైనంత తక్కువ నష్టం కలిగేలా ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న చోట పూర్తి స్థాయిలో విస్తరణ చేపట్టగా, ప్రైవేటు ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో పరిమిత విస్తరణకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్ఏఐను కోరినట్లు సమాచారం. అయితే ఆ ప్రతిపాదనలకు ప్రస్తుతానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది.

కోస్టల్ కారిడార్ పూర్తయితే విశాఖ నగరం, భీమిలి, భోగాపురం విమానాశ్రయం మధ్య వేగవంతమైన రాకపోకలు సాధ్యమవుతాయి. అంతేకాదు పర్యాటక రంగానికి కొత్త ఊపు రావడంతో పాటు ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా నిలవనుందని భావిస్తున్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం

-మొదటిపేజీ తరువాయి

నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# వరుణ దేవర కరుణించు - వర్షం కురిపించు

**- బోనాల తో గ్రామదేవతలకు**

**- మహిళల పూజలు 101 బిందెల నీటితో అభిషేకాలు**





లింగాల కదిలించే వార్త ఆగస్టు 2

లింగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరుణ దేవుని కరుణ కోసం మహిళలు పెద్ద ఎత్తున ఆదివారం బోనాలు ఎత్తి పలు గ్రామదేవతలకు ప్రసాదాలు సమర్పించారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించి రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు పదును వర్షం కురవకపోవడంతో కర్షకుల తో పాటు ప్రజలు సాగు, త్రాగు నీటి కోసం మండల పరిధిలోని గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మండల పరిధిలోని రామట్లపల్లి ,గుణకణపల్లి తో పాటు పలు గ్రామాల్లో గ్రామ దేవతలుగా వెలసిన పోలేరమ్మ, అంకాలమ్మ, పెద్దమ్మ దేవతలకు ఆదివారం ఆయా గ్రామాల్లోని మహిళలు తమ గృహాలలో స్వతహాగా తయారుచేసిన బోనంను మేళతాళాలు, డబ్బులతో తరలి వెళ్లి గ్రామదేవతలకు బోనం సమర్పించి వర్షాలు బాగా కురవాలని 101 బిందెల నీటితో అభిషేకాలు కూడా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లోని మహిళలు మత సామరస్యానికి ప్రతీకగా కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.


# సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల

**- పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్**




సింహద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 02:సింహాద్రిపురం ?ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు 5వ తేదీ (బుధవారం)నిర్వహించబడుతున్నాయని ముఖ్యం గా పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ పాలిసెట్ -2026 రాసిన విద్యార్థులతో పాటు,ఏ కారణం చేతనైనా ఆ పరీక్షకు హాజరుకాని విద్యార్థులు సైతం ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా నేరుగా ప్రవేశం పొందవచ్చు అని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్ తెలిపారు.?సీఎస్ఈ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)?ఈసిఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్)ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్)సిఈ (సివిల్ ఇంజనీరింగ్)ఏంఈ (మెకానికల్ ఇంజనీరింగ్) కోర్సులకు ?ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధృవపత్రాలతో పాటు నేరుగా కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్ తెలిపారు.?విద్యార్థుల సౌలభ్యం కోసం అడ్మిషన్ ప్రక్రియ ఉదయం నుంచే ప్రారంభించబడుతుందని దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కొరకు కళాశాల ప్రాంగణంలోనే హాస్టల్ వసతి అందుబాటులో ఉందన్నారు.మరిన్ని వివరాల కోసం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు నేరుగా కళాశాలను సంప్రదించవచ్చన్నారు.

# కోరిన కోరికలు తీర్చే అంకాలమ్మ తల్లికి విశేష పూజలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం-

**- జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్**


**- రాజ చంద్రశేఖర్ రెడ్డి**



లింగాల కదిలించే వార్త ఆగస్టు 2పులివెందుల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టురాజ చంద్రశేఖర్ రెడ్డివారు లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉండే లీలావతి వృద్ధాశ్రమం సందర్శించి వారికి మధ్యాహ్నాము భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం నిజంగా గొప్ప పుణ్యకార్యం మరియు అపారమైన మానసిక సంతృప్తిని ఇస్తుంది. ఆకలితో ఉన్నవారికి సహాయపడటం అత్యంత మానవీయమైన బాధ్యత అని,ఇది ఆకలి తీర్చడమే కాకుండా వారి హృదయపూర్వక దీవెనలను అందిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఇంజనీర్ రోడ్డు ప్రమాదంలో మృతి






పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 2

గోపవరం మండలం పి.పి.కుంట సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైకును ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.ఒంగోలు నుంచి పులివెందులకు బైక్ పై వెళుతున్న సమయంలో పి.పి.కుంట సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.వేగంగా వచ్చిన ట్రాక్టర్ వారి బైక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టినట్లు స్థానికుల సమాచారం. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని పులివెందులకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ చంద్రమౌళిగా గుర్తించారు.ఈ ప్రమాద సమయంలో బైక్‌పై ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.సాఫ్ట్వేర్ ఇంజనీర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పులివెందులలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రామన్నుతలపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**- గ్రామదేవతకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు**

**- బొడ్డు రాయికి 101 బిందెల నీటితో వర్షాభిషేకం**





లింగాల కదిలించే వార్త

ఆగస్ట్ 02లింగాలమండల పరిధిలోని రామన్నుతలపల్లి, గ్రామంలో ఆదివారం వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ గ్రామ ప్రజలందరూ కలిసి గ్రామదేవత పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గ్రామ వర్షాల అనుకూలత కోసం నిర్వహించిన ఈ ఉత్సవంలో భాగంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను తయారుచేసి, ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం, గ్రామానికి శుభం కలగాలని, వర్షాలు పడాలని ఆకాంక్షిస్తూ ఊరి నడిబొడ్డున ఉన్న 'ఒడ్డు రాయి'కి 101 నీటి బిందెలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఊరందరూ ఏకమై నిర్వహించిన ఈ వేడుకలో గ్రామానికి చెందిన మహిళలు, పెద్దలు, యువకులు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎంతో కోలాహలంగా, ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నమ్మి మోసపోయాము మాకు న్యాయం చేయండి సార్

**- నిందితులను వదిలిపెట్టం,**

**- బాధితులకు పూర్తి న్యాయం చేస్తాం**

**- బాధితులకు సీఐ శ్రీరామరక్ష**



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 02:

పులివెందుల పట్టణంలో చీటీలు మరియు వడ్డీ వ్యాపారం పేరుతో జరిగిన ఘరానా మోసంలో బాధితులకు పోలీసు శాఖ తరపున పూర్తి అండగా నిలుస్తామని అర్బన్ సీఐ శ్రీరామ్ స్పష్టం చేశారు. నిందితులు ఎక్కడున్నా అదుపులోకి తీసుకుని,బాధితులకు న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.?పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో నివాసం ఉంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు శివకాశీరెడ్డి,ఆయన భార్య సావిత్రమ్మ కలిసి గత కొంతకాలంగా చీటీలు,వడ్డీ వ్యాపారం నిర్వహించారు.స్థానికుల నుంచి పెద్ద ఎత్తున నగదు సేకరించిన ఈ దంపతులు,కొద్ది రోజుల క్రితం ఇళ్లకు తాళాలు వేసి పరారయ్యారు. సుమారు 63 మంది బాధితుల నుంచి రూ.6 కోట్ల 31 లక్షలకు పైగా వసూలు చేసి బాధితులు నిలదీసేసరికి అమెరికాలో ఉన్న తమ కుమారులకు ఆ సొమ్మును చేరవేసి ఐపీ (దివాలా) పిటిషన్ నోటీసులు పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.?న్యాయం చేయాలని కోరుతూ బాధితులు పులివెందుల డీఎస్పీ మురళి నాయక్,సీఐ శ్రీరామ్‌లను కలిసి శనివారం ఫిర్యాదు చేయగా అధికారులు వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు.?డీఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో 63 మంది బాధితుల నుంచి వారి వ్యక్తిగత వివరాలు,చెల్లించిన నగదు తాలూకు రసీదులు మరియు ఆధారాలను పోలీసులు సేకరించారు.?ఈ సందర్భంగా అర్బన్ సీఐ శ్రీరామ్ మీడియాతో మాట్లాడుతూ నిందితులు శివకాశీరెడ్డి దంపతులు ఎక్కువ వడ్డీలు,లాభాలు ఆశ చూపి అమాయక ప్రజల నుంచి భారీగా డబ్బు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారని తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై ఇప్పటికే కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ కేసను మరింత వేగవంతం చేసి నిందితులు ఎక్కడున్నా పట్టుకుంటామని హెచ్చరించారు.అక్రమ మార్గాల ద్వారా నగదు విదేశాలకు తరలినట్లు రుజువైతే,వారి కుమారులను సైతం వెనక్కి రప్పించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

# విద్యార్థులలో ఆలోచనా శక్తి, మానసిక స్థైర్యాన్ని పెంచేందుకు వేదా మైండ్స్ పరీక్ష

**- విజయవంతంగా ముగిసిన వేదా మైండ్స్ వారి పరీక్ష**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 2

వేదా మైండ్స్ లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన (V-MAT) పరీక్షకు విశేష స్పందన లభించింది. ఆదివారం పులివెందులలోని పాత సత్రం పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలో మొత్తం 95 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ కో-ఫౌండర్లు డి. చిన్నయ్య మరియు జె. బాలశివ మాట్లాడుతూ... విద్యార్థులలో ఆలోచనా శక్తిని, మానసిక స్థైర్యాన్ని పెంచేందుకు 'ఎ-హీూ' పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని తమ నైపుణ్యాలను చాటుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ... వేదా మైండ్స్ లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ వారు ఇటువంటి ప్రతిభా పాఠవ పరీక్షను నిర్వహించడం అభినందనీయమని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు.

# ఇంటింటికీ తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం

**- గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఇంటింటికీ తెలుగుదేశం**

**- పులివెందులలి టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**





లింగాల కదిలించే వార్త ఆగస్టు 2 లింగాల మండలం బోనాల గ్రామంలోని ఎస్ సి కాలనిలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్)" కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలిసి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే గ్రామస్థుల సమస్యలను, స్థానిక అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీటెక్ రవి పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ఆశయాలకు అండగా "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం





పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 2

పులివెందుల మండలంలోని 130, 131 బూత్‌ల పరిధిలోని యర్రబల్లి హరిజనవడా లో ఈ రోజు నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ, గ్రామస్థుల సమస్యలు, అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ మండల అధ్యక్షులు మార్తల జగన్ మోహన్ రెడ్డి, పుష్పగిరి స్కూల్ చైర్మన్ ఓబుళరెడ్డి, ఎర్రబెల్లి సొసైటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, నాగార్జున, ఈ. కొత్తపల్లి టీడీపీ అధ్యక్షుడు భాషా షరీఫ్, జయరామిరెడ్డి, ఆళ్లిబాబు, హరి, రాజశేఖర్,బీజేపీ శ్రీరాములు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పరామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన,

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 2 పులివెందుల లోనిశిల్పరామంలో ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మాస్టర్ వినోద్, వినోద్ డాన్స్ అకాడమీ ధర్మవరం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వినోద్ ధర్మవరం వారి విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ప్రాంగణమంతా సందడిగ మారింది. అలాగే ఈరోజు ప్రదర్శించు అంశాలు, బుట్ట బొమ్మ , చిన్న రాములమ్మ, పొంగల్, నీ మెడలో నా మెడలో బోనాలు సాంగ్, మేరే వాలో ,మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు, ప్రేక్షకులు చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు, కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం సాంస్కృతిక పరిపాలన అధికారి








టి. విశ్వనాథ్ రెడ్డి మరియు పరిపాలన అధికారి బి. సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సుబ్బారావు మరియు ఎం ఇస్మాయిల్, సౌండ్ సిస్టం ఆపరేటర్ కిషోర్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ కుమారుడి వివాహ వేడుకలో తులసి రెడ్డి, మాధవీ రెడ్డి

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు -- దాంపత్య బంధం పవిత్రమైనదన్న తులసి రెడ్డి**





వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 02: స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు షేక్ మహమ్మద్ షబ్బీర్ కుమారుడు షేక్ మహమ్మద్ సోహెల్ వివాహం సింహాద్రిపురానికి చెందిన చిన్నకొట్ల మహబూబ్ బాషా కుమార్తె అలియా ఫిర్దోస్తో ఆదివారం వేంపల్లిలోని మధు రెడ్డి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ వేడుకకు రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి మాధవీ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకొట్ల నాగరాజు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ, మానవ సంబంధాల్లో భార్యాభర్తల బంధం అత్యంత పవిత్రమైనదని అన్నారు. ఆ బంధానికి వివాహం చట్టబద్ధతతో పాటు సామాజిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. నూతన దంపతులు పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# టిడిపి ఇంటింటి కార్యక్రమం

**- ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

కడప ఆగస్టు 2 కదిలించే వార్త

కడప నగరంలోని 13వ డివిజన్ ఓంశాంతి నగర్ లో నిర్వహించిన ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం డివిజన్ ఇంచార్జి సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. ఆదివారంఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రతను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. పింఛన్లు ప్రతి ఇంటికీ గౌరవప్రదంగా చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించిన శ్రీమతి మాధవి రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, కుమార్, షేక్ కలీం, సభాపతి, అంకయ్య, వంశీ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# కడప తాగునీటి సంక్షోభానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం

కడప, ఆగస్టు 2: కదిలించే వార్తకడప నగరంలో నెలకొన్న తాగునీటి కొరతకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను వినియోగించి ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మైలవరం ప్రాజెక్టు నుంచి పెన్నా నదిలోకి నీటిని విడుదల చేసినప్పటికీ, ప్రత్యామ్నాయ నీటి వనరులపై అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించలేదని విమర్శించారు. అమృత్ 2.0 పథకం కింద బ్రహ్మంసాగర్ నుంచి కడపకు ముడి నీటిని అందించే ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలను నీటిని పొదుపు చేయాలని కోరడంతో పాటు, వారికి సరిపడా తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అబ్దుల్ సత్తార్, సిరాజుద్దీన్, దాసరి శ్రీనివాసులు, మామిళ్ల బాబు, చిన్న కుల్లాయప్ప, గంగయ్య, షామీర్ హుస్సేన్, చాన్ బాషా, జాబిర్ అలీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీటెక్ రవి

**- షబ్బీర్ కుమారుడు సోహెల్ వివాహ వేడుకలో పాల్గొన్న టీడీపీ నాయకులు**



వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 02: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వేంపల్లె మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ కుమారుడు సోహెల్ వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, వేంపల్లి టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి హాజరై నూతన వధూవరులను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, నూతన దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండి ఉండాలని, ప్రతి అడుగులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సులోచనమ్మ ను పరామర్శించిన తులసి రెడ్డి.



వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 02:

వేంపల్లె మండలం నందిపల్లి నందీశ్వరాలయం చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తల్లి,మాజీ సర్పంచ్ అయిన శ్రీమతి సులోచనమ్మ ఇటీవల హైదరాబాదులో తన మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు సులోచనమ్మ ను పరామర్శించి,ఆవిడ ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. సులోచనమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి గారూ.. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సరే.. ప్రత్యేక హోదా మాటేమిటి?

**- ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఎక్కడ? -- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించిన డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 02 :

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం స్వాగతించదగినదేనని, అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర--రాయలసీమలకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు మౌనం వహిస్తున్నాయని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అంత ర్జాతీయ విమానాశ్రయం కొత్త కాదన్నారు. విశాఖ పట్నం విమానాశ్రయం ఇప్పటికే అంతర్జాతీయ హోదాతో సేవలందిస్తోందని, భోగాపురం విమానాశ్రయం నిర్మాణంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పడం అతిశయోక్తి అని వ్యాఖ్యానించారు. విమానాశ్రయ ప్రారంభోత్సవం సందర్భంగా భారీగా ప్రజలను సమీకరించడం, వేలాది బస్సులు ఏర్పాటు చేయడం, 13,500 మంది గిరిజన బాలికలతో దింసా నృత్య ప్రదర్శనలు నిర్వహించడం వంటి ఏర్పాట్లు ప్రభుత్వ ధనాన్ని దుబారా చేయడమేనని విమర్శించారు. గిరిజన సంప్రదాయాలతో ప్రధానమంత్రికి స్వాగతం పలకడం అభినందనీయమే అయినప్పటికీ, ఇంత భారీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రారంభోత్సవ సభ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పొగడ్తలతో నింపిన సభగా మారిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు అభివృద్ధి అంశాల కంటే ప్రశంసలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారని తులసి రెడ్డి విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 46(3) ప్రకారం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, 12 సంవత్సరాలు గడిచినా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా కేంద్రం విస్మరించిందని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి నిజమైన ప్రయోజనం చేకూరాలంటే వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# తెదేపా ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి

**- కేశవాపురంలో ఇంటింటి ప్రచారం**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 2

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయని తెదేపా మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ముడుమాల మాజీ సర్పంచి వేమిరెడ్డి మునిరెడ్డి పేర్కొన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు ఆదివారం కేశవాపురం గ్రామంలో తెదేపా ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, అభివృద్ధి వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-214



దానేన వర్ధతే లక్ష్మీర్విద్యా వర్ధతి కీర్తనాత్ ।
సద్వ్యయేన ధనం శ్రేష్ఠం పరహితే వినియుజ్యతే ॥

తాత్పర్యం.

దానం అంటే కేవలం ధనం ఇవ్వడం మాత్రమే కాదు.జ్ఞానం, సమయం, సహాయం కూడా దానమే.పంచిన కొద్దీ ప్రేమ పెరుగుతుంది.పరులకు ఉపయోగపడే సంపదే నిజమైన సంపద.దాతృత్వం మనసును విశాలం చేస్తుంది.స్వార్థం తగ్గిన చోట సేవాభావం పెరుగుతుంది.

చిన్న సహాయం కూడా గొప్ప మార్పును తీసుకురాగలదు.

దానగుణమే మానవత్వానికి శోభ.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'





# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## -- అనంత కలెక్టరేట్ వరకు భారీ రథయాత్ర

**- 70 ఏళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న వాల్మీకి సమాజం --**
**సీఎం చంద్రబాబు వెంటనే స్పందించాలని కొండపల్లి హక్కులప్ప రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్ చేశారు**




























అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 02 :

మహర్షి వాల్మీకి సేవాదళ్ అధ్యక్షుడు కొండపల్లి హక్కులప్ప రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్ చేశారు ఆధ్వర్యంలో వాల్మీకి సమాజానికి ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా భారీ రథయాత్ర నిర్వహించారు. తాడిపత్రి నుంచి అనంతపురం కలెక్టరేట్ వరకు సాగిన ఈ రథయాత్రలో వాల్మీకి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.అనంతపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్యమం చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే వాల్మీకి సమాజాన్ని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని, అనంతరం ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయలేదని, ప్రస్తుతం రెండేళ్లుగా అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పందించలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే జోక్యం చేసుకుని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాయకులు కొండపల్లి అక్కులప్ప తదితరులు హాజరై ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి సంఘాలన్నింటినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వాల్మీకి సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి అక్కులప్ప రాష్ట్ర అధ్యక్షులు, మహర్షి వాల్మీకి సేవాదళ్ కోకటం రవి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహర్షి వాల్మీకి సేవాదళ్, శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు భానుకోట శివ జిల్లా అధ్యక్షులు అనంతపురం బోయ రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతపురం మహర్షి వాల్మీకి సేవాదళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

# -- అనంత కలెక్టరేట్ వరకు భారీ రథయాత్ర

**- 70 ఏళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న వాల్మీకి సమాజం -- సీఎం చంద్రబాబు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేసిన బుల్లెట్ లింగమయ్య**



















అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 02 :


శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో వాల్మీకి సమాజానికి ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా భారీ రథయాత్ర నిర్వహించారు. తాడిపత్రి నుంచి అనంతపురం కలెక్టరేట్ వరకు సాగిన ఈ రథయాత్రలో వాల్మీకి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.అనంతపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్యమం చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే వాల్మీకి సమాజాన్ని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని, అనంతరం ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయలేదని, ప్రస్తుతం రెండేళ్లుగా అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పందించలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే జోక్యం చేసుకుని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాయకులు కొండపల్లి అక్కులప్ప తదితరులు హాజరై ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి సంఘాలన్నింటినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వాల్మీకి సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బల్క్ పార్సెల్ కస్టమర్లకు ఇండియా పోస్ట్ నుండి శుభవార్త

**-- కొత్త కాంట్రాక్టు పార్సెల్ టారిఫ్‌లతో మరింత ఆదా, మరింత ప్రయోజనం**

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 02 :

వ్యాపార సంస్థలు, ఈ-కామర్స్ విక్రేతలు, తయారీ సంస్థలు, హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు తదితర బల్క్ పార్సెల్ కస్టమర్లకు మరింత ప్రయోజనం చేకూర్చే ఉద్దేశ్యంతో భారత తపాలా శాఖ కొత్త కాంట్రాక్టు పార్సెల్ టారిఫ్‌లను అమలులోకి తీసుకువచ్చినట్లు అనంతపురం డివిజన్ తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ శ్రీ కె. అమర్‌నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత తపాలా శాఖ దేశవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైన, విస్తృతమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను కలిగి ఉందని, ఈ కొత్త టారిఫ్‌లతో చిన్న, మధ్యతరహా మరియు పెద్ద వ్యాపార సంస్థలు మరింత తక్కువ వ్యయంతో తమ ఉత్పత్తులను దేశంలోని అన్ని ప్రాంతాలకు పంపించుకునే అవకాశం కల్పించబడిందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటి వరకు అమలులో ఉన్న టారిఫ్‌లు దూరం మరియు బరువు ఆధారిత విధానం ప్రకారం ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో బరువు స్లాబ్ (ఔవఅస్త్రష్ట్ర వాశ్రీఘఎ) ఆధారిత టారిఫ్ విధానం ప్రవేశపెట్టడం ద్వారా పార్సెల్ చార్జీల లెక్కింపు మరింత సులభతరంగా, పారదర్శకంగా మారిందన్నారు.కొత్త టారిఫ్‌ల ప్రకారం 500 గ్రాములు, 1 కిలోగ్రాము, 1.5 కిలోగ్రాముల వరకు పంపే పార్సెల్‌లపై గణనీయమైన రాయితీలు లభిస్తాయని తెలిపారు. ఉదాహరణకు, ఇతర రాష్ట్రాలకు 500 గ్రాముల పార్సెల్ పంపితే పాత టారిఫ్ ప్రకారం రూ.115 చెల్లించాల్సి ఉండగా, కొత్త టారిఫ్ ప్రకారం కేవలం రూ.35 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా రాష్ట్రంలోపల, స్థానికంగా మరియు మెట్రో ప్రాంతాలకు పంపే పార్సెల్‌లపై కూడా గణనీయమైన చార్జీల తగ్గింపు అమలులోకి వచ్చింది.ఈ కొత్త టారిఫ్ విధానంలోని ముఖ్యమైన ప్రయోజనాలు:సులభమైన బరువు స్లాబ్‌ల ఆధారిత టారిఫ్ వ్యవస్థ.500 గ్రాముల నుండి 5 కిలోల వరకు పోటీ ధరలతో పార్సెల్ రవాణా.ప్రతి అదనపు కిలోకు తక్కువ, పారదర్శకమైన చార్జీలు.స్థానిక, రాష్ట్రంలోని, మెట్రో నగరాలు మరియు ఇతర రాష్ట్రాలకు ఒకే విధమైన స్పష్టమైన ధరల నిర్మాణం.వ్యాపార ఖర్చులను తగ్గించి లాభదాయకతను పెంచే అవకాశం.ఈ-కామర్స్, మీఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, తయారీ మరియు పంపిణీ సంస్థలకు అత్యంత అనుకూలమైన టారిఫ్‌లు.భారత తపాలా శాఖ అందిస్తున్న ఐశీశీతీ ూాఅఎెబజూ, ఎతీఘఎెఎ ఢ ఎతీఘఎెవ, విస్తృతమైన దేశవ్యాప్త డెలివరీ నెట్‌వర్క్, సురక్షితమైన పార్సెల్ రవాణా, సమయపాలనతో కూడిన సేవలు వంటి సౌకర్యాలను వ్యాపార సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ అమర్‌నాథ్ సూచించారు.బల్క్ పార్సెల్ కాంట్రాక్టు సేవలను పొందేందుకు ఆసక్తి గల వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ఈ-కామర్స్ విక్రేతలు మరియు ఇతర సంస్థలు తమ సమీపంలోని , హెడ్ పోస్ట్ ఆఫీస్ లేదా అనంతపురం డివిజన్ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని ఈ కొత్త టారిఫ్‌ల ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు.ఇండియా పోస్ట్ -- మీ వ్యాపార అభివృద్ధికి విశ్వసనీయమైన లాజిస్టిక్స్ భాగస్వామి.-- శ్రీ కె. అమర్‌నాథ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్అనంతపురం డివిజన్


भारतीय डाक
India Post
Dak Sewa-Jan Sewa

INDIA POST IS NOW
MORE ADVANTAGEOUS
FOR CONTRACTUAL BULK CUSTOMERS!

NEW PARCEL CONTRACTUAL TARIFFS – BETTER PRICING, MORE BENEFITS!

OLD TARIFFS (DISTANCE & WEIGHT BASED) (Rate in ₹)

| Distance | Upto 2 kg | Every addl kg upto 5 kg | Every addl kg above 5 kg |
|---|---|---|---|
| Local | ₹45 | ₹12 | ₹14 |
| Within State | ₹80 | ₹20 | ₹22 |
| Neighbouring State* | ₹100 | ₹25 | ₹28 |
| Other States | ₹115 | ₹30 | ₹32 |
| Between Metro & State Capitals* | ₹105 | ₹25 | ₹28 |
| NCR-Delhi/ Ghaziabad/ Noida /Greater Noida/ Faridabad | ₹70 | ₹15 | ₹18 |

* Provided it is not covered under within state or neighbouring state

VS

NEW TARIFFS (WEIGHT SLAB BASED) (Rate in ₹)

| Weight Slab | Local | Within State | Zone / Metro | Other States |
|---|---|---|---|---|
| Upto 500 grams | ₹27 | ₹31 | ₹34 | ₹35 |
| 501 – 1000 grams | ₹31 | ₹44 | ₹51 | ₹57 |
| 1001 – 1500 grams | ₹36 | ₹58 | ₹70 | ₹80 |
| 1501 – 2000 grams | ₹45 | ₹80 | ₹100 | ₹115 |
| 2001 – 3000 grams | ₹57 | ₹100 | ₹125 | ₹145 |
| 3001 – 4000 grams | ₹69 | ₹120 | ₹150 | ₹175 |
| 4001 – 5000 grams | ₹81 | ₹140 | ₹175 | ₹205 |
| Every additional 1 kilogram | ₹15 | ₹20 | ₹25 | ₹30 |

Note — Goods and Services Tax shall be levied as applicable

COMPARE POPULAR PARCEL WEIGHTS

| Distance | 500 gm (Upto 500 gm) | | | 1000 gm (501 – 1000 gm) | | | 1500 gm (1001 – 1500 gm) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Old Tariff (₹) | New Tariff (₹) | You Save (₹) | Old Tariff (₹) | New Tariff (₹) | You Save (₹) | Old Tariff (₹) | New Tariff (₹) | You Save (₹) |
| Local | 45 | 27 | 18 | 45 | 31 | 14 | 45 | 36 | 9 |
| Within State | 80 | 31 | 49 | 80 | 44 | 36 | 80 | 58 | 22 |
| Neighbouring State* | 100 | 34 | 66 | 100 | 51 | 49 | 100 | 70 | 30 |
| Other States | 115 | 35 | 80 | 115 | 57 | 58 | 115 | 80 | 35 |
| Between Metro & State Capitals* | 105 | 34 | 71 | 105 | 51 | 54 | 105 | 70 | 35 |
| NCR-Delhi/ Ghaziabad/ Noida /Greater Noida/ Faridabad | 70 | 34 | 36 | 70 | 51 | 19 | 70 | 70 | 0 |

NEW WEIGHT SLAB TARIFFS OFFER LOWER RATES FOR COMMON PARCEL WEIGHTS – MORE SAVINGS FOR YOUR BUSINESS!

WHY NEW TARIFFS ARE BETTER FOR YOU?

WEIGHT SLABS INTRODUCED
Clear, simple & easy-to-understand weight slabs.

LOWER RATES FOR POPULAR WEIGHTS
Significant savings for 500 gm, 1 kg, 1.5 kg and many more.

BETTER VALUE AT EVERY STEP
Competitive pricing across all distance categories.

WIDER WEIGHT COVERAGE
Slabs up to 5 kg with option for additional 1 kg and above.

CUSTOMER FRIENDLY
Simple structure, easy calculation & transparent pricing.

MORE SAVINGS, MORE GROWTH
Designed to encourage bulk shipping and business growth.

AT A GLANCE

| OLD SYSTEM | VS | NEW SYSTEM |
|---|---|---|
| Flat rate upto 2 kg | | Weight slab based |
| Higher additional charges | | Lower additional charges |
| Limited flexibility | | More slabs – more options |
| Complex for large parcels | | Simple, transparent & economical |

India Post –
Your Trusted Logistics Partner for Every Business Need!
Reliable. Affordable. Pan-India Reach.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సప్త శనివారాల వ్రతం









అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 02 : గత ఆరు సంవత్సరాల ప్రతి సంవత్సరం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవం పేరున అనేక వెంకటేస్వర స్వామి వారిని కైంకర్యాలు నిర్వహిస్తున్న విషయం వీధితమే ఈ సంవత్సరం 18వ తేదీ జూలై నెల నుండి సోమనాథ నగర్ లోని కోదండరామ స్వామి దేవాలయంలో సప్త శనివారాల వ్రతం ప్రారంభించి ఈ రోజుకి మూడు వారాలు పూర్తి అయ్యాయని అధ్యక్షుడు డా విజయ్ సాయికుమార్ తెలిపారు. ఏడు వారాలు వ్రతం ఎనిమిదవ వారం వడ్డీ వా రం, 9వ వారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి అర్చకులు నాగరాజు దంపతులు వాణి ఈనాటి నారాయణ సేవాకర్తలు చంద్రకళ నరేష్ పాల్గొన్నారు.

## దేశంలో పెరిగిన బొగ్గు ఉత్పత్తి.. రవాణా సామర్థ్యం.. కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం



బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్..దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతుంది. 2025 జులై నెలతో పోలిస్తే, జూలై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూలై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జూలై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్ టన్నులుగా ఉండగా, బొగ్గు రవాణా 354.70 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జూలై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జూలైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జూలైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది. సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్..దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతుంది. 2025 జులై నెలతో పోలిస్తే, జూలై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూలై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జూలై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్ టన్నులుగా ఉండగా, బొగ్గు రవాణా 354.70 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జూలై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జూలైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జూలైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది. సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింబొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్..దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతుంది. 2025 జులై నెలతో పోలిస్తే, జూలై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూలై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జూలై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్ టన్నులుగా ఉండగా, బొగ్గు రవాణా 354.70 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జూలై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జూలైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జూలైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది. సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసిం

కదిలించే వార్త తెలుగు దినపత్రిక



# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు



వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను




కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు



చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు.

పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు.ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కేల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు.షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళు ళ్ళ ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు "వర్చువల్ అరెస్ట్"లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.


### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..




వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710